కెరటం
(సామాన్యుడి ఆయుధం) న్యూస్
ఆదివారం 14, జూలై 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

పసి హృదయాలను
కాపాడుకుందాం

- డా.ప్రదీప్‌కుమార్ కూరపాటి
- కూరపాటి చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో చిన్నారుల ఉచిత గుండె వైద్య శిబిరం సక్సెస్
- జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన చిన్నారులు
- హైదరాబాద్ స్టార్ హాస్పిటల్ వైద్యులు డా.రాజేష్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

ఖమ్మం బ్యూరో, జూలై 13, కెరటం న్యూస్

రేపటి భావిభారత పౌరులుగా భావించే చిన్నారుల పసి హృదయాలను కాపాడుకుందామనీ, పుట్టుకతోనే చిన్నారుల గుండె సంబంధిత వ్యాధులను సకాలంలో పసిగట్టి వారికి బంగారు భవిష్యత్తును ప్రసాదిద్దామని ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ మిగతా 2లో..

ఆకట్టుకున్న చిన్నారి ఓటర్లు

- త్రివేణిలో అలరించిన హౌస్ ఎలక్షన్స్
- ఎన్నికల ప్రక్రియను అస్వాదించిన విద్యార్థులు

5 లో

రామకృష్ణ విద్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

5వ పేజీలో..

నిజాయితీకి మారుపేరు రామలింగయ్య...

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

3 లో

దేశమంటే మట్టి, మతం కాదు...: గోకినేపల్లి

- మధిర పట్టణంలో (పి.వై.ఎల్) రాష్ట్ర రాజకీయ తరగతులు ప్రారంభం

4 లో

అత్యాధునిక వైద్యం అతితక్కువ ధరలతో
కావ్య హాస్పిటల్స్
ఎమర్జెన్సీ & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నందు
మొట్టమొదటిసారిగా మన ఖమ్మంలో
20/- రూ॥ల క్లినిక్
ప్రతినెల ఆఖరి ఆదివారం
ది. 28-07-2024 నుండి ప్రారంభం
షుగర్, బి.పి., థైరాయిడ్, జనరల్ వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులు
క్రిటికల్ కేర్ ఐసియు స్పెషలిస్ట్
డా॥ కావ్యచంద్ యాలముడి
M.D.General Medicine, PG Diploma in Clinical Endocrinology & Diabetology (RCP-UK), FACP (USA) FRSPH (UK),
24/7 Emergency Services
మేనేజ్‌మెంట్
రవీందర్ యాలమూడి, ఛైర్మన్
అన్నిరకముల వ్యాధులకు డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు 20/- రూ॥లు మాత్రమే.
For Appointment : 7013911469, 9704617383 9603202799
కావ్య హాస్పిటల్స్
ఎమర్జెన్సీ & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
ఇం.నెం. 9-1-193/194, పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్,
ఓవర్‌బ్రిడ్జి ప్రక్కన, స్టేషన్ రోడ్, ఖమ్మం.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా

త్రీ టౌన్ ప్రజా సంఘాల వర్క్‌షాపు
CITU, ఐద్వా, DYFI, KVPS

ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు చేసిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధాప్య పింఛన్లను 4000 ఇస్తామని వికలాంగులకు 6000 పింఛన్ ఇస్తామని గృహ నిర్మాణానికి ఐదు లక్షల కేటాయిస్తామని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలం ఇచ్చి ఐదు లక్షలు ఇస్తామని చెప్పిన వాగ్దానం మహిళలకు 2500 పించను వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు చొప్పున పింఛను కొత్త రేషన్ కార్డులు ముఖ్యమైన తదితర వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ప్రజాసంఘాల త్రీ టౌన్ వర్క్ షాప్ లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. శనివారం గుమస్తాల సంఘ భవనంలో ప్రజాసంఘాల. సిఐటియు, డివైఎఫ్ఐ, ఐద్వా, ఆవాజ్, కెవిపిఎస్, పిఎన్ఎం, గిరిజన సంఘం, వర్క్ షాప్ సారంగ పాపారావు వేల్పుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది ఈ వర్క్ షాప్ లో వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద కార్పొరేట్ ప్రైవేటు విధానాలను అమలు చేస్తుందని దేశ సంపదను పెట్టుబడుదారులకు తాకట్టు పెడుతుందని నిరుద్యోగం పెరుగుతుందని ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడుతున్నాయని దీని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ విచ్చెను అవుతుందని ప్రజలపై ధరలబారాలు తీవ్రంగా పెరుగుతున్నాయని దీని కారణంగా రైతులు మహిళలు యువకులు, కార్మికులు వ్యవసాయ కూలీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారని ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజాసంఘాలు పోరాడాలని తమ హక్కులు సాధించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని దేనికై అన్ని వర్గాల ప్రజలు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాసరావు ,హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుక్య శ్రీనివాసరావు, గుమాస్తాల సంఘం జిల్లా అధ్యక్షులు బండారు యాకయ్య ,మహిళా సంఘం త్రీ టౌన్ కార్యదర్శి పత్తిపాక నాగ సులోచన, డివైఎఫ్ఐ త్రీ టౌన్ కార్యదర్శి శీలం వీరబాబు, ఆవాజ్ త్రీ టౌన్ కార్యదర్శి ఎస్కే బాబు, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎస్కే సైదులు, గిరిజన సంఘం త్రీ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు బాలు. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పసి హృదయాలను
కాపాడుకుందాం

(మొదటిపేజీ తరువాయి..)

అన్నారు. కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో నిర్వహించిన చిన్నారుల ఉచిత గుండె వైద్య శిబిరం సక్సెస్ అయింది. ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు డా. కూరపాటి ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీఅభయ హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా చిన్నారుల గుండె సంబంధిత వ్యాధులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా. ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. కొన్ని మార్పుల కారణంగా చిన్నారుల గుండె మాతృ గర్భంలోనే లయ తప్పుతోందన్నారు. ముఖ్యంగా పుట్టుకతోనే వచ్చే గుండె సంబంధ వ్యాధులు పసి పిల్లల భవిష్యత్తుకు పెను శాపాలుగా మారుతున్నాయనీ, అలాంటి వారికి సరైన చికిత్స అందించేందుకు హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లకుండా ఖమ్మంలోనే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేస్తే అందరికీ అందుబాటులో ఉంటుందన్న మంచి ఆశయంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా నలు మూలల నుండి తరలివచ్చిన చిన్నారులకు హైదరాబాద్ స్టార్ హాస్పిటల్‌లో పిల్లల హృదయ రోగ వైద్య నిపుణులుగా ప్రఖ్యాతిగాంచిన డా. రాజేష్ గుడిపాటి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, గుండెలో లోపాలు ఉన్నవారికి పలు రకాల పరీక్షలు నిర్వహించేందుకు సూచించామన్నారు. చిన్నారుల గుండెలో కనిపించే రంధ్రాలు వారి నిండు నూరేళ్ల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నాయనీ, గుండె సంబంధిత సమస్యలున్న వారు వెంటనే సంప్రదించాలని ఆయన సూచించారు. టీడీపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించిన చిన్నారుల ఉచిత గుండె వైద్య శిబిరంలో ప్రముఖ సర్జన్ స్పెషలిస్టు డా. కోట రాంబాబు, పిల్లల వైద్యనిపుణులు డా. వెల్లంకి బ్రహ్మకుమార్, లయన్స్ క్లబ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా.బొల్లికొండ శ్రీనివాసరావు, కార్యదర్శి గెల్లా శ్రీరామ్, గోవిందరావు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకొని మెరుగైన ఫలితాలు సాధించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ

మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని చక్కగా చదువుతూ అత్యున్నత స్థాయిలో రాణిస్తూ దేశాభివృద్ధిలో కీలకం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ సూచించారు. ఎర్రుపాలెంలోని కేజీబీవీని సందర్శిం చిన డిఇఓ సోమశేఖర్ శర్మ కేజీబీవీ విద్యార్థినులకు గణితం, ఫిజిక్స్ పాఠాలను బోధించారు. ప్రస్తుత పోటీ ప్రపంచం రాణించాలంటే ఫిజిక్స్ గణితాలపై చక్కని పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయినులు , ఎస్ ఓ లతో మాట్లాడి పాఠశాల సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. పాఠశాలలో అవకాశం ఉన్న మేరకు కూరగాయలు, పండ్ల మొక్కలను నాటాలని సూచించారు. పాఠశాలలో అదనంగా ఉన్న ఫర్నిచర్ ను అవసరమైన పాఠశాలకు తరలించాలని ఎస్ఓకు సూచించారు. అనంతరం పాఠశాల సివిల్ కాంట్రాక్టర్ తో మూడు రోజుల్లో గా పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటు మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ పాల్గొన్నారు.

నేడు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన

కొత్తగూడెం, కెరటం న్యూస్: ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు స్థానిక రైల్వే స్టేషన్ ను సందర్శించి, అక్కడ ప్రయాణికుల మౌలిక వసతులను పరిశీలించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్ మండలాల, కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలవనున్నట్లు ఎంపీ రఘురాం రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ తర్వాత సాయంత్రం 4 గంటలకు పెద్దమ్మ తల్లి దేవస్థానానికి వెళ్లి.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. 4:30 గంటలకు కేటీపీఎస్ అతిథి గృహానికి చేరుకుంటారు. అక్కడ పాల్వంచ రూరల్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలవనున్నారు. పార్టీ శ్రేణులతో ఆత్మీయంగా చర్చించడంతోపాటు.. స్థానికంగా సమస్యలను తెలుసుకోనున్నారు.

నిజాయితీకి మారుపేరు రామలింగయ్య...

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి: పోరాటాల యోధుడు, క్రమశిక్షణకు, నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచి తన జీవితాంతం పేదల జీవితాలలో వెలుగు నింపేందుకు పోరాడిన వ్యక్తి మాదినేని రామలింగయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కొనియాడారు. చింతకాని మండల పరిధిలోని కోదుమూరులో రామలింగయ్య సమస్మరణ సభ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం జరిగింది. తొలుత రామలింగయ్య చిత్రపటానికి తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జూలకంటి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు నల్లమల నాగేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రామలింగయ్య కుమారుడు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమస్మరణ సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ రామలింగయ్య బడుగు, బలహీన వర్గాల కు అండగా ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహించారన్నారు. కొదుమూరు గ్రామంలో పార్టీ కోసం ఎన్ని ఒడిదడుగులు ఎదురైనా నిబద్ధతగా నిలబడిన మహానుభావుడు అన్నారు. సిపిఎం లో ఉన్నప్పుడు అనేక బెదిరింపులు వచ్చినప్పటికీ ఆ బెదిరింపులకు భయపడకుండా పార్టీ అభివృద్ధి కోసం నికరంగా నిలబడి పోరాటకాలు చేసి ప్రజా హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. రామలింగయ్య తన ఇంటిని పార్టీ కార్యాలయంగా మార్చి పార్టీ అభివృద్ధిలో విశేషమైన పాత్ర నిర్వహించారన్నారు. కోదుమూరు సర్పంచ్ గా పనిచేసిన సమయంలో చుట్టుపక్కల గ్రామాలలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశాడు అన్నారు. ఈ రోజులలో చనిపోయే వరకు కమ్యూనిస్టు పార్టీలో నిలబడటం గొప్ప పరిణామం అన్నారు. రామలింగయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రజా పోరాటాలు నిర్వహించాలని అప్పుడే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. రామలింగయ్య లాంటి వ్యక్తులు కమ్యూనిస్టులో అరుదుగా ఉంటారని, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని యువతీ, యువకులు ప్రజాపోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. రామలింగయ్య కుమారుడు మాదినేని రమేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారన్నారు. రామలింగయ్య పెట్టుబడి దారి సమాజంలో కూడా ఆదర్శవంత జీవితాన్ని గడిపారన్నారు. విలువలకు ప్రాధాన్యతమిచ్చిన వ్యక్తి రామలింగయ్య: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రంగారెడ్డి, పోతినేని మాదినేని రామలింగయ్య విలువలకు అత్యధిక ప్రాధాన్యతమిచ్చిన వ్యక్తి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. రామలింగయ్య సమస్మరణ సభలో వారు మాట్లాడుతూ పేద ప్రజలకు రామలింగయ్య ఎనలేని సేవ చేశారని కొనియాడారు. నిజాయితీగా రాజకీయాలు చేసిన వ్యక్తి అన్నారు. ఎర్రజెండా మార్గాన్ని ఎంచుకొని ఆ మార్గంలోనే చనిపోయేంతవరకు ఉన్నారన్నారు. దోపిడీ లేని సమాజం కమ్యూనిస్టు పార్టీ వల్లే సాధ్యమని నమ్మి ఆ పార్టీలో పని చేసిన మహనీయుడు అన్నారు. కార్పొరేట్ రాజకీయాలకు భిన్నంగా కమ్యూనిస్టు రాజకీయాలు చేసిన యోధుడు రామలింగయ్య అన్నారు. కార్పొరేట్ రాజకీయాలకు ప్రత్యామ్నాయ రాజకీయాలు కమ్యూనిజమేనని నమ్మిన వ్యక్తి అన్నారు. ఎప్పటికీ ఎన్నటికీ కమ్యూనిస్టు రాజకీయాలే దేశానికి శరణ్యం అని నమ్మిన వ్యక్తి రామలింగయ్య అన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసే బూర్జువా రాజకీయ పార్టీలను ఆయన నమ్మలేదు అన్నారు. బూర్జువా పార్టీలు అధికారం కోసం ప్రజల నిత్యం మోసం చేస్తూనే ఉంటారని ఆయన విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకరకంగా, అధికారంలోకి రాకముందు ఒకరకంగా బూర్జువా పార్టీల నాయకులు వ్యవహరిస్తారని విమర్శించారు. రామలింగయ్య త్యాగాలు మరువలేనివని, ఆయన మార్గంలో మనమందరం నడవాలని పిలుపునిచ్చారు. ఆయన వారసత్వంతో ప్రజా పోరాటాల నిర్వహించాలని కోరారు. ఈ సంస్మరణ సభలో తల తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి సాగర్ సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, బుక్య వీరభద్రం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు చంద్రారెడ్డి, జంగారెడ్డి మాట్లాడారు. ఈ సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ సిపిఎం రాష్ట్ర నాయకులు మన్నేపల్లి సుబ్బారావు సిపిఐ నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఎం నాయకులు వత్సవాయి జానకి రాములు, రాచబంటి రాము, రామలింగయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ రికవరీ దుర్మార్గపు చర్య

- పండు ముసలోళ్లను డబ్బులు తిరిగి ఇవ్వాలని నోటీసులు
- కేసీఆర్ ఇచ్చిన పింఛన్ పైసలు రేవంత్ రెడ్డి లాక్కుంటున్నడు..
- నాడు అర్హులుగా గుర్తించిన అధికారులకు నేడు అనర్హులు ఎలా అయ్యారు..??
- కొత్తగూడెం మున్సిపాలిటీలో 42మందికి ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలి
- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్

Kapu Seethalakshmi

కొత్తగూడెం కెరటం న్యూస్ : కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిందన్న చందంగా.. కొత్తగా అనేక పథకాలు ఇస్తామని.. ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న లబ్దిదారుల నుండి సొమ్ముని వెనక్కు రాబట్టే వింత చేష్టలు మొదలుపెట్టిందని, పండు ముసలోళ్లకు ఇచ్చిన పించన్ పైసలు తిరిగి రికవరీ చెయ్యాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని, కొత్తగూడెం మున్సిపాలిటీలో 42 మందికి ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... కేసీఆర్ నాయకత్వంలో గత ప్రభుత్వం వృద్ధులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు, బీడీ వర్కర్లకు ఆసరా కింద రూ. 2016, దివ్యాంగులకు రూ. 4,116 ఆర్థిక సాయం అందించిందని, మాయ మాటలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్దిదారుల నుండి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపమని నోటీసులు ఇస్తోందని, ఇది సరికాదన్నారు. ఒంటరి మహిళలుగా, అనేక రకాల వ్యాధులతో బాధపడుతూ.. చివరి జీవితపు అంచున్న ఉన్న వృద్ధుల నుండి కేసీఆర్ సర్కారు ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించడం రేవంత్ సర్కార్ అమానవీయ వైఖరికి నిదర్శనమన్నారు. వెంటనే పేదల మీద ఇటువంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో అర్హులుగా ఉన్న వారిని సర్వే చేసి గుర్తించిన అధికారులు... నేడు రేవంత్ రెడ్డి పాలనలో అనర్హులని తేల్చి నోటీసులు అందజేయడం విడ్డూరంగా ఉందని, నోటీస్ అందించిన ఏడు రోజుల్లో తీసుకున్న పింఛన్ మొత్తం చెల్లించకపోతే ప్రభుత్వం నుంచి పొందుతున్న అన్నిరకాల పెన్షన్లను నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేయడం నిరంకుశత్వ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం పించన్ల రికవరీ పై పునరాలోచన చేసి పంపిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కోరారు.

గార్లలో ఘనంగా పూరి జగన్నాథుని రథయాత్ర..

- **భక్తి పారవశ్యంతో పులకించిన భక్తజనం...**

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి: గార్ల మండల కేంద్రంలో శనివారం శ్రీరామ దండు 108 కమిటీ, గణేష్ యువసేన కమిటీ, వర్దక సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ఇస్కాన్ కమిటీ సభ్యుల సహకారంతో పూరి జగన్నాథ స్వామి వారి రథయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథయాత్రను ఘనంగా నిర్వహించారు, ముందుగా పట్టణ కేంద్రంలోని పుట్టకోట రామాలయం నుండి మొదలైన స్వామివారి రథయాత్ర గార్ల పట్టణంలోని పురవీధుల గుండా తిరుగుతూ స్థానిక వర్తక సంఘ భవనంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఆసనాలపై స్వామివార్ల ప్రతిమలను అలంకరించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులకు దర్శనమిచ్చారు, అనంతరం భక్తులకు మంగళ హారతి, తీర్థప్రసాదాలను కమిటీల సభ్యులు అందజేశారు, మొట్టమొదటిసారి పూరి జగన్నాథ స్వామి రథయాత్ర మండల కేంద్రంలో నిర్వహించటంతో భక్తజనం పులకరించిపోయారు...

25 కె.వి కొత్త డిబి ఏర్పాటు

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి: చింతకాని మండలం నేరడ గ్రామంలో 2.3వ వార్డుల్లో గత కొద్దిరోజుల నుంచి కరెంటు సరిలేక వీధి లైట్లు సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి కరెంటు సమస్యలపై కోరగా కరెంట్ అధికారులు తక్షణ ఆదేశాలు ఇవ్వగా ఈ రోజు కరెంట్ ఏడి తిలక్ ఏఈ సిహెచ్ వెంకన్న దగ్గరుండి కొత్త 25 కె.వి.డిబిని ఏర్పాటు చేయించారు గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు షేక్ దస్తగిరి మట్టా వెంకటరావుమట్టా నరసింహారావు కొండమీదా సాయికుమార్ పులిపాటి మధు సూరగని రాంబాబు మట్టా వీధి బాబు తదితరులు ఉన్నారు.

దేశమంటే మట్టి, మతం కాదు...: గోకినేపల్లి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ : దేశమంటే మట్టి, మతంగా చూపించే పార్టీలు, ప్రజల మధ్య విభజన రాజకీయాలు చేస్తున్నాయని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.వెంకటేశ్వర రావు అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర రాజకీయ తరగతులు జూలై 13,14 తేదీలలో మధిర పట్టణంలో ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. దేశ జనాభాలో దాదాపు 35 శాతంగా ఉన్న యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపకుండా.. మద్యం, మతం, మాదక ద్రవ్యాల ఉచ్చులో బిగిస్తున్నారని, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి దేశభక్తుల స్ఫూర్తితో సమాజం గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత సంగం జెండా ఆవిష్కరణను పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కేవస్ ప్రదీప్ ఆవిష్కరణ చేయగ, అమరవీల సంతాపాన్ని పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. అజయ్ ప్రవేశపెట్టగా సభ్యులు రెండు నిమిషాలు మౌనంతో సంతాపం ప్రకటించారు.

శాస్త్రీయ విజ్ఞానం జీవన విధానంలో భాగం కావాలి... ఎం . హన్మేష్

గ్రహాంతరాల్లో విహరించే విజ్ఞానం పెంపొదుతున్నా మనుషుల మధ్య మూఢచారాలు, ఆశాస్త్రీయ భావాలు అడ్డు గోడలుగా మారాయన్నారు పి.వై.ఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం. హన్మేష్. పి.వై.ఎల్ రాష్ట్ర రాజకీయ తరగతులలో 'శాస్త్రీయ విజ్ఞానం ' అంశంపై ఆయన మాట్లాడారు. పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్ అధ్యక్షత వహించారు. శాస్త్రీయ ఆలోచనలు మనిషి జీవన విధానంలో భాగం కావాలని, అందులో యువత పాత్ర కీలకమైనదని అభిప్రాయం వెలిబుచ్చారు. సమాజంలో గూడు కట్టుకున్న మూఢచారాలు మనుషుల మధ్య చిచ్చు పెట్టె శక్తులకు అనుకూలంగా మారుతున్నాయని, యువత వీటిపట్ల క్రియాశీలంగా ఉండి చైతన్య పెంపొందించాల్సిన భాధ్యత ఉందన్నారు. ఏ దేశంలో లేని కుల వ్యవస్థ భారత దేశ ప్రత్యేక లక్షణమన్నారు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.జి. రాంచందర్. పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం రవికుమార్ అధ్యక్షత వహించగా కులం – మతం' అంశంపై రామచందర్ మాట్లాడారు. నిచ్చెన మెట్ల లాంటి కుల వ్యవస్థ సమాజానికి పట్టిన చీడ లాంటిది అన్నారు. కులం పేరుతో మతం పేరుతో దేశం నిత్యం అణగారిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. కుల మతాలు లేని సమాజం కోసం యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సి.వై పుల్లయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మధిర డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జున్ రావు, పి.వై.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్, సహాయ కార్యదర్శి ఎన్.వి రాకేష్, కోశాధికారి వాసం బుచ్చిరాజు, జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె. భరత్, మందా సురేష్, కురుసా రామకృష్ణ, గణేష్, భూషణవేణి కృష్ణ, అనీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరుతున్నామంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదు....

- **బీఆర్ఎస్ పార్లమెంటు డిప్యూటీ లీడర్ వద్దిరాజు**

న్యూ ఢిల్లీ, కెరటం న్యూస్ ప్రతినిధి: బీజేపీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు.

బీజేపీలో తాము చేరుతున్నట్లు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ విలీనం అవుతున్నట్లు కొన్ని పత్రికలు, ఛానెళ్లలో వెలువడుతున్న వార్తలు, కథనాలలో ఏ మాత్రం నిజం లేదని, అవి అభూత కల్పనలు అని ఎంపీ రవిచంద్ర కొట్టిపారేశారు. టీవీ ఛానెల్స్ కొన్ని బీఆర్ఎస్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు, బలహీనపర్చేందుకు అదే పనిగా నిరాధారమైన, వాస్తవ విరుద్ధమైన కథనాలను ప్రచారం చేయడం తీవ్ర విచారకరమని ఎంపీ వద్దిరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాము బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే ముందుకు సాగుతామని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

వింత రోగాలతో మృత్యువాత పడుతున్న గోమాతలు

- **పుల్లూరులో పశువైద్యశాల ఏర్పాటు చేయాలి...**
- **బిఆర్ఎస్ మండల నాయకులు మాలోత్ బన్సీలాల్...**

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

గార్ల మండలంలోని పుల్లూరు గ్రామపంచాయతీలో పశువులు వింత రోగాలతో మరణించడంతో పుల్లూరు బిఆర్ఎస్ నాయకులు మలోత్ బన్సీ లాల్ పుల్లూరు గ్రామపంచాయతీ లో పశు వైద్యశాల ఏర్పాటు చేయాల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ పశువులు వింత వ్యాధులతో, వైరస్ తో సరైన వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయని అందుకని పుల్లూరు లో పశువైద్యశాల ఏర్పాటు చేయాల ని కోరారు పుల్లూరు పంచాయతీ పరిధిలోని బొద్రసక్రు తండకు చెందిన మాలోత్ హర్య అనే రైతు సంబంధించిన ఆవు చనిపోయిందని చనిపోయిన ఆవు దూడను సందర్శించి, ఆ తండలో ఇంకో దూడ కూడా ఇదే జబ్బుతో ఉండడంతో పశువులు అనారోగ్యం బారిన పడటంతో సరైన వైద్యం అందడం లేదని, మండల కేంద్రానికి పుల్లూరుకు ఆరు కిలోమీటర్ల దూరం ఉందని. కాబట్టి పుల్లూరు నుండి రైతులు గార్ల పశు వైద్యశాల కు తీసుకోపోవాలన్న రవాణా ఖర్చులు వేల కొద్ది రూపాయలు అవుతున్నాయని, లేకపోతే నడుచుకుంటూ వెళ్లి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున సంబంధిత అధికారులు పుల్లూరులో పశువైద్యశాల ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్ తో తాను ఏకీభవిస్తు ప్రభుత్వం వెంటనే పుల్లూరులో పశు వైద్యశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఆకట్టుకున్న చిన్నారి ఓటర్లు

- త్రివేణిలో అలరించిన హౌస్ ఎలక్షన్స్
- ఎన్నికల ప్రక్రియను అస్వాదించిన విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్: ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో శనివారం హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులను నాలుగు రంగుల పేర్లతో అనగా చత్రపతి శివాజీ బ్లూ హౌస్, రాజరాజ నరేంద్ర గ్రీన్ హౌస్, శ్రీకృష్ణదేవరాయ రెడ్ హౌస్, గణపతి దేవా ఎల్లో హౌస్ లాగా విభజిస్తారని ఈ ఈ హౌస్ లలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు వారి హౌస్ లకు సంబంధించి లీడర్స్ , కో - లీడర్స్, ట్రెజరర్ మొదలైన బాధ్యతలను నిర్వర్తించడానికి తమ తోటి విద్యార్థుల నుండి ఎంపిక చేసుకుంటారు. ఈ ఎంపిక ప్రక్రియ మాక్ పోలింగ్ లాగా నిర్వహిస్తామని ఇందులో ఆయా బాధ్యతలను స్వీకరించడానికి ముందుకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థుల చేత ముందుగా నామినేషన్ ప్రక్రియ ఆ తర్వాత ఎన్నికల గుర్తు కేటాయింపు ఆపైన ప్రచారం ఇది పూర్తయిన తర్వాత ఎన్నికల ప్రక్రియ ఈ రకంగా ఒక ఎన్నిక ఏ విధంగా జరుగుతుందో విద్యార్థుల్లో అవగాహన తీసుకొస్తామని అన్నారు. ఎన్నికైన విద్యార్థు లు తమ తమ బాధ్యతల్లో సంవత్సరమంతా కొనసాగుతారని మరుసటి సంవత్సరానికి మరల ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా

పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఎన్నికల ప్రక్రియను పోలి ఉండడం మూలంగా విద్యార్థిని విద్యార్థులు ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన పెంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామకృష్ణ విద్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: స్థానిక గుట్టల బజార్ ఖమ్మం లోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఈరోజు కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం వేడుకగా జరిగింది. అభయా ఫౌండేషన్ హైదరాబాద్ వారు రీగల్ రెక్నా పర్డ్ అనే కార్పొరేట్ సంస్థ సౌజన్యంతో వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స వారి ప్రోత్సాహంతో శ్రీ రామకృష్ణ విద్యాలయం పాఠశాలకు కంపుటర్ ల్యాబ్‌ను స్పాన్సర్ చేశారు. ముఖ్య అతిథి అయిన శ్రీ బాలచంద్ర విద్యార్థులను ఆచార్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆట పాట గేయం అభినయం ద్వారా విద్య నేర్పించే విధానాన్ని వివరిస్తూ మాట్లాడారు, విద్యార్థులు సమాజంలో ఎదురవుతున్న సమస్యలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశం గురించి అభయా భవిత లోని 10 అంశాల ద్వారా వివరించారు. పాఠశాల అధ్యక్షులు గోంగూర వెంకటే శ్వర్లు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పిల్లలకు విలువల తో కూడిన విద్యతో పాటుగా సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన, అందులోనూ కంప్యూటర్ విద్య ఎంతో అవసరం అని అందుకు పిల్లలకు తక్కువ ఖర్చుతో కంప్యూటర్ విద్య ను కూడా అందించేందుకు సహకరించిన అభయ ఫౌండేషన్, రీగల్ రెక్నార్డ్, విహె సంస్థలకు ధన్యవాదాలు తెలియజేశారు. బాలచందర్ బెరుకు తొణుకు లేని మాట, పెద్దలతో పెద్దవాడిగా, పిల్లలతో పిల్లవాడిగా మారిన తీరు, సంకోచం లేని ముందు చూపు వారి నుంచి నేర్చుకోవాలి అని, ఈ కంప్యూటర్ ల్యాబ్ కంటే ముందరే వారి అమూల్యమైన రచన కంపాస్ అనే పుస్తకం పాఠశాల లైబ్రరికి పంపారు. అందులో పిల్లలలో ఉండే ఎన్నో సమస్యలు వాటికి పరిష్కారాలను వివరించిన తీరు ఎంతో స్పూర్తి దాయకం అని పాఠశాల ప్రధానాచార్యా సంతోష గౌతం అన్నారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం విభాగ్ అధ్యక్షులు గోంగూర వెంకటేశ్వరరావు, పాఠశాల కార్యదర్శి శ్రీనివాసరావు, విభాగ్ కార్యదర్శి వేమవరపు సుబ్బారావు, ప్రబంధ కారుని సభ్యులైన అశోక్, అచ్యుత్ , యుగేందర్, చరణ్, మోతుకూరి నారాయణ, తెలంగాణ నారాయణ పాఠశాల అధినేత చెంద్రశేకర్, పోషకులు, పూర్వ విద్యార్థులు, ప్రబంధకారిణి సభ్యులు పాఠశాల ఆచార్య బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ వై ఆర్ కె వైద్య శిబిరం సేవల అభినందనీయం

- గుండాల కృష్ణ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్
- పౌష్టికాహారంతో అరోగ్యం మీ సొంతం...
- ప్రముఖ ఇంటర్ వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.పేర్ల హర్ష తేజ

ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి: డాక్టర్ వై ఆర్ కె వైద్య శిబిరం వారు అందిస్తున్న ప్రజా వైద్య సేవలు అభినందనీయమని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, ఎస్ బీఐటీ, టిఆర్‌జెసి విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ (ఆర్‌జెసి కృష్ణ) అన్నారు. శనివారం స్థానిక గుమస్తాల సంఘం భవనంలో జరిగిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి ముఖ్య వక్తగా మాట్లాడుతూ ప్రజా వైద్యులుగా పేరు ఉన్న డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి పేరు మీద గత ఐదు సంవత్సరాల నుండి వైద్య శిబిరం నిర్వహించడం పేద మధ్య తరగతి ప్రజలకు అతి తక్కువ ధరలకు మందులను అందించడం చాలా మంచి పనిని ఆయన అన్నారు ఎన్నో వ్యయ ప్రయోజనాలను ఓర్చి కరోనా కష్ట కష్టకాలంలో సైతం వైద్య శిబిరం వాలంటీర్లు కూడా వైద్య సేవలు అందించారని కొనియాడారు ప్రజలు నిరంతరం వైద్య శిబిరాన్ని వినియోగించుకుంటూ వైద్యుల సలహాలు మేరకు మందులు వాడాలని ఆయన సూచించారు వాయమ నియమాలు పాటిస్తూ మంచి ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని ప్రజలను ఆయన కోరారు ఈ సందర్భంగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు పేర్ల హర్ష తేజ మాట్లాడుతూ ప్రజలు ఒత్తిడికి గురి కాకుండా జీవన విధానాన్ని కొనసాగించాలని అప్పుడే గుండె సంబంధించి వ్యాధులు రావని తెలిపారు మంచి ఆహారాన్ని తీసుకోవడం మంచి వ్యాయామం చేయడం ద్వారా వైద్యుల సలహాల మేరకు క్రమ తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు అని అన్నారు. ఈ సభకు రిటైర్డ్ ఆర్జెడి యాదాల చార్లెస్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ వైద్యులు యలమంచిలి రవీంద్రనాథ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, క్యూర్ హాస్పిటల్ డైరెక్టర్ ఎం.డి పాషా, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ప్రముఖ డాక్టర్ రాధాకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, శరత్ మాక్స్ విజన్ డాక్టర్ శ్రీకాంత్, సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, బండారు రమేష్, డాక్టర్లు పి సుబ్బారావు, కేయూ భాస్కర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, ఐద్వా త్రీ టౌన్ కార్యదర్శి పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

డా॥ వై.ఆర్.కె మెగా ఉచిత వైద్య శిబిరం
శ్రీ గుండాల కృష్ణ RJC కృష్ణ గారు

నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రి తొలుత మధ్యాహ్నం 1:30 గంటలకు కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 3:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం కొండాపురంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, సాయంత్రం 4:30 గంటలకు ఆరెంపులలో బీటీ రోడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడులో హెల్త్ సబ్ సెంటర్ భవనాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత సాయంత్రం 5:30 గంటలకు తనగంపాడు గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

ప్రొద్దుటూరు గ్రామ వాసి కూరపాటి సుజాతకు అరుదైన గౌరవం

- హైకోర్టులో ప్రాతినిధ్యం వహించేందుకు ప్రభుత్వ ప్లీ డరుగా నియామకం

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి: ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, ప్రొద్దుటూరు గ్రామవాసి కూరపాటి సుజాతకు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాదులో నివాసం ఉంటున్న చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామవాసి కూరపాటి సుజాతను తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం తరఫున హైకోర్టులో ప్రాతినిధ్యం వహించేందుకు 19 మందిని హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్ గా నియమిస్తూ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఆర్ తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో ప్రొద్దుటూరు గ్రామవాసి కూరపా టి సుజాత ఒకరు. ఆమె విద్యాభ్యాసం ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు ప్రొద్దుటూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో,ఎనిమిదో తరగతి నాగులవంచ ప్రాథమికోన్నత పాఠశాలలో, తొమ్మిది మరియు పదో తరగతలు ఖమ్మం పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో, ఇంటర్ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, హైదరాబాద్, డిగ్రీ అంబేద్కర్ కళాశాల బాగ్ లింగంపల్లి. ఎల్.ఎల్.బి పాణ నీయ లా కాలేజ్ హైదరాబాదు నందు పూర్తి చేశారు. 1995లో ఎల్ఎల్ బి పూర్తి చేసి, 1996వ సంవత్సరంలో హైకోర్టులో న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించారు. పలు కేసుల పరిష్కారంలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారు. కూరపాటి సుజాత హైకోర్టులో ప్రాతినిధ్యం వహించేందుకు ప్లీడర్‌గా నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.